విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 21, ఏప్రిల్ 2024

బాబుతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం సాధ్యమని టీడీపీ నాయకులు అన్నారు. శనివారం మండల కేంద్రం లోని టీడీపీ కార్యాలయం నందు టీడీపీ మండల అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 74వ జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఆయా గ్రామాల టీడీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి అయన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి కృషి చేశారన్నారు. దీవెనలతో ఆయన ఆయురారోగ్యాలతో ఉండి సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించి ఆయన ముఖ్యమంత్రి పదవిని అధిరోహించి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతూ ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వీఆర్ లక్ష్మీరెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి,పులి ప్రకాశ్ రెడ్డి,గొంగటి హుసేన్ రెడ్డి, సురేష్, చంద్రశేఖర్ రెడ్డి, అబ్దుల్ ఖాదర్, నాగేశ్వర్ రెడ్డి, టైలర్ రాముడు, ఆఫీస్ గోపాల్ పాల్గొన్నారు.

మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్‌ఆ: మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు తిరుపతయ్య, యువ నాయకుడు శివరామ కృష్ణలు వైసీపీకి రాజీనామా చేసి శనివారం వారి స్వగృహం నందు మాజీ ఎమ్మెల్యే, శ్రీశైలం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజన్న కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు రాజన్నను ఘనంగా సన్మానించి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదినం సందర్భంగా 74 కిలోల భారీ కేక్ కటింగ్ నిర్వహించి వేడుకలు నిర్వహించారు.

సొంత గూటికి రియల్ ఎస్టేట్ వ్యాపారి

విశాలాంధ్ర-నంద్యాల : టీడీపీ నాయకులు పార్టీలో చర్పించుకుంటారు కానీ కార్యక్రమాలకు పిలవక పోవడతో సొంత గూడు వైసీపీలో చేరానని రియల్ ఎస్టేట్ వ్యాపారి భరతం చంద్రుడు అన్నారు. 6వ వార్డ్ కౌన్సిలర్ భీమునిపల్లి పురందర్ కుమార్, మాజీ కౌన్సిలర్ భీమునిపల్లి వెంకట సుబ్బయ్య అధ్వర్యంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో భరతం చంద్రుడు ఆయన అనుచరులు వైసిపిలో చేరారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ టీడీపీ నాయకులు కొద్ది రోజుల క్రితం వార్డ్ ఇంచార్జిగా ఇస్తామని మభ్యపెట్టి పార్టీలో చేర్చుకున్నారని ఆరోపించారు. భీమునిపల్లి కుటుంబం వార్డ్ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. తండ్రి కొడుకుల వల్లే వార్డ్ అభివృద్ధి చెందిందన్నారు. శిల్పా కుటుంభం నంద్యాలను ఎంతో అభివృద్ధిలోకి తీసుకొచ్చారన్నారు. శిల్పా గెలుపుకోసం ప్రచారాలలో చురుకుగా పాల్గొంటానన్నారు.

ఘనంగా మోమిన్ జిలాని 14వ వర్ధంతి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్‌ఆ : మేజర్ గ్రామ పంచాయతీ దివంగత సర్పంచ్ మోమిన్ జిలాని 14వ వర్ధంతిని ఎస్సార్ బీసీ కాలనీ వృద్ధాశ్రమం దగ్గర ఆయన కుమారుడు మోమిన్ మునీర్ భాష ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా దాదాపు 50 సంవత్సరాలు ఏకధాటిగా మోమీన్ హుస్సేన్ సాహెబ్ కొన్ని సంవత్సరాలు ఆయన మరణాంతరం ఆయన కుమారుడు ఎంఏకే జిలాని కుటుంబం మరికొన్ని సంవత్సరాలు ఏకధాటిగా పరిపాలించిన ఘనత ఆ కుటుంబానికే దక్కిందన్నారు. ఆయన జ్ఞాపకం చేసుకొని నివాళులర్పించడం సంతోషంగా ఉన్నన్నారు. ఈ కార్యక్రమంలో జిలాని బంధువులు, బంధుమిత్రులు మోమిన్ మన్సూర్ అలీ, మోమిన్ హుస్సేన్, మోమిన్ ఖలీలుల్లా, ఖాదర్ బాషా, ఎస్ ఎస్ సలావుద్దీన్, ఎస్ఎస్ రఫిక్, ఎస్ఎస్ అసతుల్లా, మోమిన్ ఖమ్రుద్దీన్, మోమిన్ ఇస్సు, సయ్యద్ షఫీ ఉల్లా, నూరహమాద్(లాలు) మిద్దెనిసార అహ్మద్, ఎస్ హుస్సేన్, భైరాపురం షేక్ మహబూబ్ బాషా, ముసలముడు నబి సాహెబ్, టైగర్ బాబు, అలీ సాబ్ అన్వర్, షరీఫ్ సార్, మారుసగారి ముర్తుజా, నజముద్దీన్, సముద్రాల శికామణి, ప్రభుదాస్, అబ్దుల్ రసూల్, రాజమద్ ఇబ్రహీం, చెవిటి ముర్తుజ, దేవరాజ్, మంగలి సుబ్బరాయుడు, వేల్పనూరు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శిల్పాకు జడ్పీటీసీ బంధువుల ఝలక్

విశాలాంధ్ర - వెలుగోడు : పట్టణంలో అధికార వైసీపీకి చెందిన జడ్పీటీసీ భర్త సోదరుడు ఝలక్ ఇచ్చారు, మదీనా చికెన్ సెంటర్ మసూద్ అహమ్మద్, చంద్ బాషా, షాహిన్ షా తదితరులు శనివారం వెలుగోడు టీడీపీ పార్టీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే, శ్రీశైలం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వెలుగోడులో టీడీపీ నాయకులు మండ్ల శంకర్ రెడ్డి, ఆకుల గిరి బాబు, మద్దూరు శ్రీను ఆధ్వర్యంలో ఆకుల కృష్ణ, ఆకుల మల్లికార్జున, రామాయణం రమేష్, పోతుల సుబ్బయ్య కు చెందిన 5 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. వీరికి టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ గెలుపుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు పిలుపు నిచారు.టీడీపీ నాయకులు శంకర్ రెడ్డి, ఎల్లాల కృష్ణుడు, తెలుగు చిన్నోడు, సూర్యనారాయణ ఆధ్వర్యంలో వెలుగోడు పట్టణంలోని నీరు కట్టు విధికి చెందిన 50 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి.వీరికి తెదేపా మండల అధ్యక్షుడు అన్నరపు శేషి రెడ్డి, మాజీ సర్పంచ్ కలాం, టౌన్ అధ్యక్షులు ఖలీల్ ఖాన్, రసూల్, టిడిపి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి గెలుపుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

వైసీపీ జనరల్ సెక్రటరీ టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల వైసీపీ జనరల్ సెక్రెటరీ కొండబోయిన శ్రీనివాసులు యాదవ్ (కొండ శీను), పేడ నారాయణ, సుబ్బయ్య, చిన్న నారాయణ, అల్లూరయ్య, రాముడు, పరమేష్‌తో పాటు 145 కుటుంబాలు నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండీ ఫరూక్ సమక్షంలో పార్టీలో చేరిన వారికి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటు రాష్ట్ర కార్యదర్శులు తులసి రెడ్డి, ఏవిఆర్ ప్రసాద్ ఉన్నారు. ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ నంద్యాలలో అన్ని సామాజిక వర్గాల ప్రజలు వైసీపీని చీకొట్టి టిడిపిలో చేరుతున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం నాయకులను, కార్యకర్తలను విస్మరించిందని వారికి తగిన గుర్తింపు ఇవ్వడం లేదన్నారు. టిడిపిలో చేరిన వారందరికీ ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నామన్నారు. మాజీ కౌన్సిలర్ శివశంకర్ యాదవ్, అజ్మీర్ టిడిపి నాయకులు పాల్గొన్నారు. చాబోలు గ్రామ టిడిపి నాయకులు ఇలియాస్, ధనుంజ యుడు, రామచంద్రుడు గుర్రప్ప ఆధ్వర్యంలో దాదాపు 60 కుటుంబాలు టిడిపిలో చేరడం జరిగిందని వారికి నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ చాబోలు గ్రామంలో ఫస్ట్ టైం ఓటర్స్ చాలామంది ఉన్నారని, టీడీపీకే ఓటు వేస్తానని చెప్పడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్, మిద్దె ఉసేని, బెండకాయల ఇస్మాయిల్, టిడిపి నాయ కులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే నంద్యాల టౌన్ 33వ వార్డు నుంచి టిడిపి రాష్ట్ర కార్యదర్శి ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు ఆధ్వర్యంలో వరప్రసాద్, వరప్రసాద్ భార్య పద్మ, ఎద్దుల భాస్కర్, ఫ్రానిస్, రాజులతో పాటు 50 కుటుంబాలు నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌ల సమక్షంలో టీడీపీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

వైఎస్ షర్మిల రోడ్ షోను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాలలో ఆదివారం సాయంత్రం షర్మిలమ్మ రోడ్ షో విజయవంతం చేయాలని కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి గోపవరం గోకుల కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపిసిసి చీఫ్ షర్మిలమ్మ నంద్యాలలో రేపు సాయంత్రం రోడ్ షోలో పాల్గొంటుందన్నారు. నంద్యాల పర్యటనను ప్రజలం దరూ విజయవంతం చేయాలన్నారు. పద్మావతి నగర్ నుంచి శ్రీనివాసనగర్ మీదుగా గాంధీ చౌక్ వద్ద సమావేశం వుంటుందన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రచారంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 9 వాగ్దానాలు ప్రజలకు ఎంతో మేలు జరుగుతుం దన్నారు. అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని అధిష్టానం సంక్షేమ పథకాలు రూపొందించిందన్నారు. అన్ని పార్టీలను చూశారని, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ లభిస్తుంద న్నారు. ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.

కోవెలకుంట్ల పరిధిలో 8 చోట్ల దొంగతనానికి పాల్పడ్డ ముద్దాయిలు అరెస్ట్

విశాలాంధ్ర - నంద్యాల : గత కొద్దికాలంగా ఆళ్లగడ్డ సబ్ డివిజన్ కోవెలకుంట్ల పోలీసు స్టేషన్ పరిదిలో పలు చోట్ల దొంగతనాలు చేసి ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్న దొంగలను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి తెలిపారు. కర్నూలు రేంజ్ డిఐజి సి.హెచ్ విజయరావు పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ డిఎస్పీ షేక్ షర్ఫుద్దిన్ సూచనలతో కోవెలకుంట్ల ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ ల ఆద్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. వారిని విచారించగా వారు గత 2 సంవత్సరాల నుండి మద్యం, త్రాగుడు, పేకాట, క్రికెట్ బెట్టింగ్ ఆడటం వంటి చెడు అలవాట్లకు బానిసై డబ్బుల కోసమని కోయిలకుంట్ల, చుట్టుప్రక్కల గ్రామాలలో 8 దొంగతనలు చేసినట్లుగా ఒప్పుకోవడం జరిగిందన్నారు. కోయిలకుంట్ల టౌన్ సంతపేటకు చెందిన దుష్యంత్, ఇందిరా నగర్ కు చెందిన అజిత్ కుమార్, బిజీనివేముల గ్రామానికి చెందిన బత్తుల విజయకాంత్, ఉయ్యాలవాడ మండలం, నర్సిపల్లె గ్రామానికి చెందిన గురప్ప, సంజామల మండలం రెడ్డిపల్లె గ్రామానికి చెందిన అల్లం శ్రీకాంత్ లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 29 తులాల బంగారు, 3 కేజీ వెండి, 3 లక్షల నగదు, హీరో హెూండా డిలాక్స్ మోటార్ సైకిల్ ను, 04 సెల్ ఫోన్లు, ఒక రాడ్డు, ఒక కట్టర్, ఒక సుత్తి స్వాదినం చేసుకున్నట్లు తెలిపారు. వాటి విలువ సుమారు 24 లక్షలు ఉంటుందన్నారు. అనంతరం సదరు వ్యక్తు లను కేసు తదుపరి చర్య నిమిత్తము అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు. పై కేసులలో ప్రతిభ కనపరచిన కోవెలకుంట్ల ఇన్స్పెక్టర్ జయచంద్ర, సబ్ ఇన్స్పెక్టర్ లు వరప్రసాద్,రాజ్ కుమార్, కానిస్టేబుల్స్ మాలిక్, రియాజ్, అంజనప్ప, హెూంగార్డ్స్ బాబు రామయ్య, మహేష్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్‌ఆ ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ వాస్తవాలను రాసే జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని ఏపీయూ డబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు సగినేల రవి కుమార్, ఆత్మకూరు డివిజన్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కమతం కృష్ణ, సైఫుద్దిన్ లు డిమాండ్ చేశారు. శనివారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో బాధితుడు నాగేశ్వర రావుతో కలిసి ఆత్మకూరు రూరల్ సీఐ నాగభూషణ్, కొత్తపల్లి ఎస్ఐ హరి ప్రసాద్ లకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందికొట్కూరు ఎమ్మెల్యే, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోగూరు ఆర్థర్ వైసీపీని వీడి కాంగ్రెస్ లో చేరారు. ఈ క్రమంలో నెల 15 వ తేదిన దిశ దిన పత్రికలో ఏ ఖాకీ శీర్షికన కథనం ప్రచురితమైనది. దీంతో ఎమ్మెల్యే ఆర్థర్ అనుచరుడైన దామగట్ల గ్రామానికి చెందిన వేల్పుల అనిల్ కుమార్ దిశ ఉమ్మడి కర్నూలు జిల్లా బ్యూరో చీఫ్ ఎన్.నాగేశ్వర రావుకు ఫోన్ చేసి నానా దుర్భాషాలాడుతూ మా ఎమ్మెల్యేపై ఇలాంటి వార్తలు రాస్తే లేపేస్తానంటూ బెదిరించడం సరికాదన్నారు. ఇలా ఉన్నది ఉన్నట్లు రాస్తే బెదిరించడం ఏమిటన్నారు. అనుచరులకు నచ్చ జెప్పాల్సిన ఎమ్మెల్యే అనుచరులతో ఇలా మాట్లాడించడం దురదృష్టక రమ్మన్నారు. భవిష్యత్‌లో జర్నలిస్టులకు ఇలాంటి బెదిరింపు కాల్స్ రాకుండా జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరారు. అనంతరం జర్నలిస్టును బెదిరించిన ఎమ్మెల్యే అనుచరిడితో పాటు అతడిని ప్రోత్సహించిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఏపీయూడబ్ల్యూజే నాయకులు శివ కుమార్, శ్రీనివాసులు, శీలం శేషు, వాహిద్, జలంధర్, చంద్ర పాల్గొన్నారు.

సైనికుల్లా పని చేయండి: మాజీ ఎమ్మెల్సీ గంగుల

విశాలాంధ్ర - చాగలమర్రి : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రా రెడ్డి, నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డిల విజయానికి గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా సైనికులుగా గ్రామీణ స్థాయినుంచి పనిచేయాలని రాష్ట్ర జల వనరుల శాఖ సలహాదారులు, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని చాగలమర్రి మండలం ముత్యాలపాడు, తోడేండ్లపల్లె, వనిపెంట, గొడెగనూరు, శెట్టివీడు, చింతలచెరువు, పెద్దవంగలి, చిన్నవంగలి గ్రామాలలో కార్యకర్తల విస్తృతస్థాయి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలు గంగులకు పూలమాలతో గ్రామ ప్రజలు స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రతి కార్యకర్త పనిచేసే వైసిపి విజయానికి కృషి చేయాలని ఆయన అభ్యర్థించారు. క్షేత్రస్థాయిలో నిజాయితీగా పనిచేసిన వారిని గుర్తించి గౌరవిస్తామన్నారు. వైసిపితోనే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమ సాధ్యమవుతాయని వచ్చే ఎన్నికల్లో టిడిపిని ఓటుతో ఇంటికి సాగనంపుదామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి రమణ,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, సర్పంచ్‌లు గోవిందయ్య, బాలీశ్వరరెడ్డి, సంజీవరాయుడు,బంగారు షరీఫ్, మౌళిబాష, లక్ష్మీదేవి, ఎంపిటీసీలు పత్తి నారాయణ, లక్ష్మిరెడ్డి, వైసీపీ నాయకులు శేషురమేష్, రామగురివి రెడ్డి, రాధిక, సుబ్బయ్య, వీరయ్య, జబ్బార్ పాల్గొన్నారు.

నంద్యాలలో వైసీపీ జోరు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 40 వార్డు పప్పుల బట్టి ప్రాంతంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాష, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో అభివృద్ధి చేసింది ఒక శిల్పా కుటుంబం మాత్రమేనని, తెలుగుదేశం నాయకులు అధికారంలో ఉన్నన్ని రోజులు అభివృద్ధిని మరిచి వారి స్వలాభం కోసం అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఆస్తుల కోసం కమిషన్ల కోసం పాకులాడరని ప్రజల కోసం చేసింది శూన్యమన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నంద్యాల నియోజకవర్గంలో ఎన్నడు జరుగనంత అభివృద్ధి జరిగిందని, ముఖ్యంగా ప్రభుత్వ మెడికల్ కళాశాల రూ.500 కోట్లతో ప్రారంభించామని, సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందించామన్నారు. మే 13న జరగబోవు ఎన్నికలలో వైసీపీ అభ్యర్థులుగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి పోటీ చేయుచున్నారని వారికి మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబునిసా, జెసిఎస్ కన్వీనర్లు దాల్మిల్ అమీర్, సలాముల్లా, రత్నబాబు చౌదరి టిఎం లక్ష్మీదేవి, నేరవాటి సత్యనారాయణ, ప్రదీప్ రెడ్డి, పోలేపల్లి సుధీర్, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా, మరోసారి ఆదరించండి

విశాలాంధ్ర - ఆళ్ళగడ్డ : నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని, రానున్న ఎన్నికల్లో మరోసారి తనను ఆదరించాలని ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని గంగమ్మ గుడి నుండి గంగుల బ్రిజెంద్ర రెడ్డి (నాని) నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి ఎంతో మేలు జరిగిందని, ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బ్రిజెంద్ర రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సీనియర్ నాయకుడు గంగుల సుదర్శన్ రెడ్డి, విజయ డైరీ ఛైర్మెన్ జగన్ మోహన్ రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, కౌన్సిలర్ గోట్లురు సుధాకర్ రెడ్డి, ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు సురేంద్ర, మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులు రమేష్ రెడ్డి, వార్డు సభ్యులు, బూత్ కమిటీ సభ్యులు, గృహ సారథులు, పట్టణ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వాల్మీకి సంఘం నాయకులు

విశాలాంధ్ర - బనగానపల్లె: టీడీపీ కార్యాలయంలో కొలిమిగుండ్ల మండలం, యర్రగుడి గ్రామానికి చెందిన వాల్మికి నాయకులు, తలారి రామ్మోహన్, తలారి శీను, తలారి నరేష్, పొట్టిపాటి శివ యాదవ్, కంపిల్ల ప్రసాద్, మైల మహేష్, నక్క ఆంజనేయులు, నక్క రాముడు, వెంకటేష్, బోయ సుబ్బయ్య, తలారి నరసింహ, పొట్టిపాటి బాలరాజు, బి నగేష్, కే సుబ్బరాయుడు, వై చిన్నప్ప, తలారి నవీన్, తలారి అనిల్, తలారి నాగన్న, తలారి పాపన్న తదితర 30 వాల్మీకి కులస్తుల కుటుంబాలు బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో సైకిల్ చెంతకు చేరారు. వారికి బీసీ జనార్దన్ రెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని తుంగలోకి తొక్కిందని ఆరోపించారు. గ్రామాల అభివృద్ధి వచ్చే తెలుగుదేశం పార్టీతో సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరిక

విశాలాంధ్ర - నందికొట్కూరు: నియోజవర్గ పరిధిలోని వైసీపీ జిల్లాప్రధాన కార్యదర్శి కోసికతిరుమలేశ్వర రెడ్డి, సచివాలయ కన్వీనర్ కోసిక తరున్ కుమార్ రెడ్డి ఆద్వర్యంలో శనివారం పట్టణంలోని వైసీపీ కార్యాలయం నందు తాటిపాడు గ్రామానికి చెందిన 30 కుటుంబాలు బారీఎత్తున తరలివచ్చి ఏపీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సీపీలో చేరారు. వీరందరికీ ఆయన వైసీపీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించడం జరిగింది. నందికొట్కూరు నియోజకవర్గం లో వైసీపీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. పార్టీలో మాజీఎంపీటీసీ మరియు మాజీ సర్పంచ్ సుదర్శన్ గౌడ్, మొల్ల మాలిక్, సంచుల అబ్దుల్ రెహమాన్, మొహమ్మద్ హుస్సేన్, రెహ్మతుల్లా, మొల్ల హుస్సేన్, మొల్ల జకీర్, యాసిన్, ముజిబుల్, షేక్ అహ్మద్, దాదామియా, సయ్యద్ మహబూబ్బాషా, షేక్ మీసాల బాబు, నూరుద్దీన్, రెహ్మాన్, హిమంసా, గిద్దా షాలు, ఇస్మాల షరీఫ్, ముసలిమడుగు ఇమామ్సాహెబ్,షైపుల్లా, జి లక్ష్మణ్ గౌడ్, బోయ లింగం, కోళ్ల వెంకటరమణ వీరశేఖర్ రెడ్డి కుమార్ గౌడ్ తదితరులు చేరారు.

వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర - రుద్రవరం : ప్రస్తుతం రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల వల్ల ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలని ఉపాధి హామీ పథకం పిడి రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రానికి సమీపంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీల హాజరు పట్టిని, కూలీలకు ఏర్పాటుచేసిన మౌలిక వసతులను పరిసరాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వడదెబ్బకు గురికాకుండా చూసుకోవాలని పని ప్రదేశంలో గుడారాల తో పాటు ప్రథమ చికిత్స బాక్సులు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని కూలీలు ఉదయం పూటనే పనికి వచ్చి త్వరగా ఇంటికి వెళ్లాలని ఆయన సూచించారు. ఆయన వెంట టీఏ సుబ్బన్న, ఫీల్డ్ అసిస్టెంట్ సైమన్ సిబ్బంది ఉన్నారు.

నామినేషన్ వేసిన శిల్పా కార్తీక్ రెడ్డి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్‌ఆ : శ్రీశైలం నియోజకవర్గం వైసీపీ శిల్పా చక్రపాణి రెడ్డి తరుపున శిల్పా కార్తీక్ రెడ్డి రెండో నామినేషన్‌ను ఆత్మకూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుధారాణికి అందజేశారు.

కుటుంబసభ్యులతో కలిసి నామినేషన్

విశాలాంధ్ర - బనగానపల్లె : టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి తహసీల్దార్ కార్యాలయంలో రిట్నరింగ్ అధికారి కామేశ్వ రావు సమక్షంలో ఎన్నికల నియామవళిని అనుసరిస్తూ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిర రెడ్డి, కుమారుడు బీసీ మనోహర్ రెడ్డి, కుమార్తులు మనోరమ రెడ్డి, మహాలక్ష్మీ, అల్లుడు రమణ రెడ్డి, పుస్కిన్ రెడ్డితో పాటు, బీసీ జనార్ధన్ రెడ్డి సోదరులు మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి, బీసీ రామనాథ్ రెడ్డి, కీర్తిశేషులు బీసీ బాల తిమ్మారెడ్డి కుమార్తెలు తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. నామినేషన్ అనంతరం బీసీ జనార్ధన్ రెడ్డి తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో మాట్లాడుతూ టీడీపీ తరఫున టీడీపీ కార్యకర్తలు, ప్రజల ఆశీర్వాదంతో శుభ ముహూర్తాన నామినేషన్ వేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాట్ రెడ్డి మల్లికార్జునరెడ్డి, వంగల పరమేశ్వర్ రెడ్డి, దాస్ శీను, రాయలసీమ సలాం, ఇస్మాయిల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన పలు గ్రామాల ప్రజలు

విశాలాంధ్ర-నందికొట్కూరు : నందికొట్కూరు నియోజకవర్గం పరిధిలోని కడుమూరు, ఉప్పల దడియ, చౌటుకూరు, బైరాపురం, వీపనగండ్ల, భాస్కాపురం గ్రామానికి చెందిన ప్రజలు శనివారం నందికొట్కూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్థర్ సమక్షంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్‌లో చేరారు. వారందరికీ ఆయన కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించడం జరిగింది. పార్టీలో చేరిన వారు కడుమూరు నాగరాజు, శేఖర్, నాగన్న, ఉప్పలదడియ ప్రసాద్, రాజశేఖర్ బాబు, చౌటుకూరు బాల స్వామి, మధు, చింతలపల్లి నాగేశ్వరెడ్డి, బైరాపురం రమణయ్య, మూర్తుజావలి, విపనగండ్ల చెన్నకేశవులు, రాజు, వెంకటేశ్వర్లు తదితరులు చేరారు. వీరందరూ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఆర్థర్ గెలుపుకు కృషి చేస్తామన్నారు.

కాకరవాడ చిన్న వెంకటస్వామి నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు ఎస్సీ నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి శనివారం పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివినప్పటికీ ప్రజా సేవ చేసేందుకు గత కొన్ని సంవత్సరాలు నుంచి నందికొట్కూరు నియోజకవర్గంలో టీడీపీ కోసం అహర్నిశలు కృషి చేయడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిగా నందికొట్కూరు నియోజవర్గంలో త్రాగు, సాగు నీరు మొదలుకొని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహేష్ నాయుడు, చెరుకు చెర్ల మాణిక్యరాజు, ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయ యాజమాన్య పద్ధతులపై కేవీకేలో శిక్షణ

విశాలాంధ్ర - బనగానపల్లె : వ్యవసాయదారులు అధిక ఉత్పత్తి కొరకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ పంటలు దిగుబడి సాధించేందుకు వ్యవసాయదారులు శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించాలని బనగానపల్లె కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ ధనలక్ష్మి రైతులకు సూచించారు. శనివారం కృషి విజ్ఞాన కేంద్రం యాగంటిపల్లి నందు పరిరక్షణ వ్యవసాయంపై అవగాహన సదస్సు డా.జి.ధనలక్ష్మి, సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం కోఆర్డినేటర్ ధనలక్ష్మి మాట్లాడుతూ వర్షాధార వ్యవసాయంలో చెప్పట్టాల్సిన నేల మరియు నీటియాజమాన్య పద్ధతులపై వివరించారు. నేల సహజత్వం కోల్పోకుండా రైతుస్థాయిలో తప్పకుండ రసాయన ఎరువుల వినియోగం తగ్గిస్తూ, పంట మార్పిడి అలాగే పంట అవశేషాలు కాల్చకుండా కలియదున్నాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రమణయ్య, సుధాకర్ ,రవి గౌడ్, లక్ష్మి ప్రియా, డోన్, నందికొట్కూరు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

వైసీపీతోనే పేదలకు సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - నందికొట్కూరు : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంతోనే పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని నందికొట్కూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని వడ్డెమాను,మల్యాల గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసీపీ నాయకులతో కలిసి ఇంటిఇంటికి వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటువేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మురళిక్రిష్ణారెడ్డి, జే సి ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ అశోక్ రెడ్డి,కట్టా రవి,శేఖర్ రెడ్డి, బ్రహ్మారెడ్డి, అనీస్, నూర్ అహ్మద్, యల్ల నాయుడు,కుమారి శ్రీను,మండల కన్వినర్ రవికుమార్, ఓంకార్‌రెడ్డి, ఉర్దూ అకాడమి డైరెక్టర్ సుకూర్, ఎస్సిసెల్ రాష్ట్ర ప్రదానకార్యదర్శి యాట ఓబులేష్,సర్పంచ్ జనార్దన్,ఎంపిటిసి నాగేశ్వర రావు,సురేష్,వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పి.రామచంద్రయ్య నామినేషన్‌కు తరలిరండి..

విశాలాంధ్ర- తుగ్గలి: రాష్ట్రంలో ఎన్నికల నామినేషన్ ప్రక్రియ కొనసాగుతున్న తరుణంలో ఇండియా కూటమి సీపీఐ పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా బలపరచిన పి.రామచంద్రయ్య 22న సోమవారం ఉదయం పత్తికొండ పట్టణంలో ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్‌కు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ పాల్గొంటున్న శుభ సందర్భంగా మండల ప్రజలు తరలి రావాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి నబిరసూల్, తుగ్గలి మండల సీపీఐ మండల కార్యదర్శి ఎస్ సుల్తాన్ బాష పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని ముక్కెళ్ల, మారెళ్ల, బొందిమడుగుల, లింగానేనిదొడ్డి గ్రామ సీపీఐ ముఖ్య నాయకులతో జరగబోవు ఎలక్షన్‌ల గురించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సుల్తాన్ అధ్యక్షత వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తాలూకా పరిధిలో ఉన్నటువంటి ఇండియా కూటమి నాయకులు కార్యకర్తలు అందరు నామినేషన్ ప్రక్రియ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ, సీపీఐ పార్టీ, సీపీఎం(ఎం) ముఖ్య నేతలు కార్యకర్తలు ప్రజలు వేలాదిగా తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి కృష్ణ, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) నాయకులు రంగరాజు, రంగస్వామి, గ్రామ సీపీఐ నాయకులు నరేంద్ర,చదువుల కాశినాథ్, రంగన్న, సూరి, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ అసెంబ్లీ అభ్యర్థి నామినేషన్‌కు తరలిరండి : బి.గిడ్డయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: ఇండియా కూటమి బల పరుస్తున్న పత్తికొండ నియోజకవర్గం సీపీఐ అసెంబ్లీ అభ్యర్థిగా పి.రామచంద్రయ్య ఈ నెల 22న నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య తెలిపారు. శనివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 22న సోమవారం ఉదయం 10 గంటలకు ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ఇండియా కూటమి పార్టీల శ్రేణులతో భారీ ర్యాలీ చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడ్డ పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధికి అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీలు చేసింది ఏమీ లేదన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే మోసపూరితపు వాగ్దానాలతో ప్రజలను ఓట్లు అడిగేందుకు వస్తున్నారని, వైసీపీ, టీడీపీలకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. నిరంతరం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా ఉద్యమాలు చేపట్టే రైతు ఉద్యమ నాయకుడు రామచంద్రయ్య ను గెలిపించుకోవలసిన ఆవశ్యకత ఏర్పడిందని, రామచంద్రయ్య గెలుపు నియోజకవర్గ అభివృద్ధికి మలుపు అన్నారు. పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతు ఆత్మహత్యలు నివారించాలని కామ్రేడ్ రామచంద్రయ్య నాయకత్వంలో అనేక ఉద్యమాలు చేపట్టడం జరిగిందన్నారు. రాయలసీమకు కృష్ణా జలాలు మళ్లించాలని సుదీర్ఘ పోరాటం చేసిన ఫలితంగానే నేడు పత్తికొండకు హంద్రీనీవా జలాలు రావడం జరిగిందన్నారు. ఈ నెల 22న సీపీఐ అసెంబ్లీ అభ్యర్థి రామచంద్రయ్య నామినేషన్ కార్యక్రమానికి కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్ తో పాటు ముఖ్య అతిథులుగా సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ హాజరవుతారన్నారు. ఐదు మండలాల సీపీఐ, సీపీఐ(ఎం), కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి పి.భీమ లింగప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, జిల్లా సమితి సభ్యులు కారన్న, సురేంద్ర కుమార్, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు నెట్టికంటయ్య పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన పార్థసారథి

విశాలాంధ్ర- ఆదోని : ఎన్డీయే కూటమి ఆదోని బీజేపీ అభ్యర్థి పార్థసారథి ఎన్నికల కమీషన్ నిబంధ నలకు విరుద్ధంగా పట్టణంలోని ఓ చర్చిలో సమా వేశం నిర్వహించి కోడ్ ఉల్లం ఘించారు. శనివారం పట్టణం లోని ఓ చర్చిలో చర్చి ఫాదర్లు, యూనియన్ నాయకులతో రహస్య సమావేశాన్ని బీజేపీ అభ్యర్థి నిర్వహించి వారిని ప్రలోభాలకు గురి చేసినట్లు సమాచారం. ఎన్నికల్లో మీ మద్దతు పూర్తిగా మాకే ఇవ్వా లంటూ వారికి తాయిలాలు అందజేసి ప్రలోభాలకు గురి చేసినట్లు తెలిసింది. ఎన్నికల కోడ్ నిబంధనలు తెలిసినప్పటికి సమావే శాన్ని నిర్వహించడంలో ఆంతర్యమేమిటని ప్రజలు, ఆయా పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు. బీజేపీ అభ్యర్థి చర్చిలో జరిపిన సమావేశంపై ఆదోని సబ్ కలెక్టర్, ఎన్నికల అధికారి శివ్ నారాయణ్ శర్మకు వివరణ కోరగా ఎలాంటి సమావేశాలు నిర్వహించరాదని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై పూర్తి స్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నేడు కర్నూలులో ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ రెడ్డి రోడ్‌షో

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళారెడ్డి ఆది వారం కర్నూలు నగరంలో రోడ్‌షో నిర్వహించనుంది. ఎన్నికల సందర్భంగా ప్రచారంలో భాగంగా ఏపీ న్యాయ యాత్ర పేరుతో షర్మిళారెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తుంది. ఆదివారం నగరంలోని బళ్ళారి చౌరస్తా, కొత్తబస్టాండ్, శ్రీరామటాకిస్, 5రోడ్ల సర్కిల్, వైఎస్ఆర్ సర్కిల్, గౌసియా హాస్పిటల్, కొండారెడ్డి బురుజు, గడియారం హాస్పిటల్, వన్‌టౌన్, జమ్మిచెట్టు, జోహరా పురం, వెంకాయపల్లె, గార్గెయపురం మీదుగా నంద్యాల వెళుతున్నట్లు తెలుస్తుంది. ఈ రోడ్‌షోలో ఇండియా కూటమి నాయకులు సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీలు నాయకులు, పార్టీశ్రేణులు షర్మిళా ఏపీ న్యాయయాత్రను విజయవంతం చేసేందుకు కృషిచేస్తున్నారు.

ఎంపీకి ఒకటి, అసెంబ్లీకి 8 నామినేషన్‌లు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా గురువారం నుండి ప్రారంభ మైన నామినేషన్ పర్వరం శనివారం నాటికి మూడవ రోజుకు చేరుకు న్నాయి. శనివారం కర్నూలు పార్లమెంట్‌కు 1, 7 అసెంబ్లీ స్థానాలకుగాను 8 నామి నేషన్‌లు దాఖలయ్యాయి. ఆలూరు నుండి రెండు, పాణ్యం నుండి జీరో, కర్నూలు నుండి రెండు, పత్తికొండ ఒకటి, కోడుమూరు రెండు, ఎమ్మిగనూరు ఒకటి, మంత్రాలయం జీరో,ఆదోని జీరో నామినేషన్‌లు వచ్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి సృజన ఒక ప్రకటనలో తెలి పారు.

ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన విజయ భాస్కర్

విశాలాంధ్ర- కల్లూరు: కర్నూలు పార్లమెంటు అభ్యర్థిగా రెడ్డి పోగు విజయ భాస్కర్ నామినేషన్ దాఖలు వేశారు. ఈ మేరకు శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో రిటర్నింగ్ అధికారి సృజనాకు నామినేషన్ పత్రాలను స్వతంత్ర అభ్యర్థిగా రెడ్డి పోగు ప్రభాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివినప్పటికీ ప్రజా సేవ చేసేందుకు ఎంపీ అభ్యర్థిగా స్వతంత్రంగా పోటీ చేస్తున్నా నని ప్రజలకు సేవ చేసేందుకు తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు వెల్లడించారు. తనకు సాఫ్ట్వేర్ రంగంలో మంచి నైపుణ్యం ఉన్నప్పటికీ వాటి ద్వారా బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటు పడేందుకు అవకాశం లేకపోవడంతో ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వచ్చానని ఓటర్ మహాశయులు తనకు ఓటు వేసి ఆదరించి గెలిపించాలని గెలిచిన తర్వాత పెండింగ్ ప్రాజెక్టులపై ప్రత్యేక పోరాటం చేపట్టి సాగు తాగునీటి కష్టాలు లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది వెంకట స్వామి, దానం, మోహన్, హుస్సేన్, సుధాకర్ పాల్గొన్నారు.

జిల్లా నేతలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర - జిల్లా పరిషత్తు : బీజేవైఎం జిల్లా యువమోర్చా అధ్యక్షులు అరుణ్,టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఈశ్వర య్యలు అయా పార్టీలను వీడి కర్నూలు నియోజక వర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎఎండీ ఇంతియాజ్, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, కర్నూలు వైసిపి సీనియర్ నాయకులు అహ్మద్ అలీ ఖాన్‌ల సమక్షంలో వైసిపి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ అధికారపాటి వైసీపీ చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై వారు పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. ఇరువురు నాయకులకు వైసీపీ నేతలు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అరుణ్, ఈశ్వరయ్యలు మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన ప్పటికీ తమకు ఎలాంటి గుర్తింపు ఇవ్వకపోవడంతోనే పార్టీలను వీడినట్లు వెల్లడించారు.

ప్రజల పక్షంగా ఉండే పార్టీకే ఓటు వేయండి

విశాలాంధ్ర -కృష్ణగిరి: ప్రజల పక్షంగా ఉండే పార్టీ అని, వైసీపీ ఫ్యాను గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని పత్తికొండ శాసనసభ్యులు కంగాటి శ్రీదేవి అన్నారు. శనివారం మండల పరిధిలోని గోకులపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం ఆమె నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీకి ఓటు వేసి గెలిపిస్తే సంక్షేమ పథకాలను కొనసాగిస్తాం, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆమె అన్నారు. మాయ మాటలు చెప్పే ప్రతిపక్ష పార్టీలను నమ్మకండి అని ఆమె తెలిపారు. ప్రజల ఆశీర్వాదం జగన్ పైన ఉంది తప్పకుండా మరల ముఖ్యమంత్రి అవుతాడని ఆమె అన్నారు. మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, జడ్పిటిసి సువాసిని, మండల కన్వీనర్ ఆర్ బి వెంకట రాముడు, సొసైటీ అధ్యక్షులు బ్రహ్మానందరెడ్డి, గోవింద రాజులు, గ్రామ నాయకులు తెలుగు మల్లికార్జున, తెలుగు తిమ్మరాజు, ప్రభాకర్ రెడ్డి, పూలరాజు, అల్లి సాహెబ్, రాజారెడ్డి పాల్గొన్నారు.

వేలా, పాలాలేని విద్యుత్ కోతలు

విశాలాంధ్ర-పత్తికొండ: నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో గత మూడు రోజుల నుండి వేల పాలలేని విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడుతున్నారు. అసలే ఎండాకాలం.. ఆపైఎండలు తీవ్రంగా మండి పోతున్నాయి. ప్రజలు బయట ఉండలేక ఇళ్లకు వెళ్లి ఉపశమనం పొందుదామంటే కరెంటు ఎప్పుడు పోతుందో, ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. రాత్రి వేళల్లో సైతం కరెంటు ఎప్పుడు పోతుందో, ఎప్పుడు వస్తుందో తెలియడం లేదు. అర్ధరాత్రి వేళ కరెంటు పోతే గంటలు తరబడి వేచి ఉన్నా కరెంటు రాకపోవడంతో చిన్న పిల్లలు, వృద్ధులు ఉక్కపోత తాళలేక తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. విద్యుత్ సమస్యను తెలుసుకునేందుకు విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్లు చేస్తే సరైన సమాధానం ఇవ్వడం లేదు. ఇప్పటికైనా సక్రమంగా విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ఎర్రజెండాలతో కదలిరండి..

విశాలాంధ్ర- వెల్దుర్తి: ఎర్ర జెండాలతో కదిలివచ్చి సీపీఐ ఇండియా కూటమి అభ్యర్థి రామచంద్రయ్య నామినేషను జయప్రదం చేయాలని మండల సీపీఐ కార్యదర్శి టి.కృష్ణ పిలుపునిచ్చారు. కొన్ని దశాబ్దాలుగా పేదలు, కార్మికులు, కర్షకుల సమస్యలకు అండగా నిలుస్తున్న సీపీఐ ఇండియా కూటమి తరపున పత్తికొండ నియోజకవర్గం అభ్యర్థిగా చేస్తున్న రామచంద్రయ్య నామినేషన్ కార్యక్రమానికి రైతులు, పేదలు, కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. రేపు సీపీఐ పత్తికొండ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామచంద్రయ్య నామినేషన్ కార్యక్రమానికి తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొంటున్నట్లు తెలిపారు.

ముస్లిం మైనార్టీల అభివృద్ధి వైసీపీకే సాధ్యం

విశాలాంధ్ర - చిప్పగిరి: ముస్లిం మైనార్టీల అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్య మని ముస్లింమైనార్టీల నాయ కుడు, చిప్పగిరి మండల కోఆప్షన్ మెంబర్ సర్వర్ ఖాన్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన చిప్పగిరిలోని ఆయన పాత్రికేయులతో మాట్లా డుతూ రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడి ముస్లిం మైనార్టీ రిజర్వేషన్ రద్దు చేసేందుకు కుట్ర పన్నుతున్నారని కూటమికి ఓటు వేస్తే బీజేపీకి ఓటు వేసినట్లేనని ఆయన అన్నారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధి వైసీపీతోనే సాధ్యమని కనుక నియోజకవర్గంలోనే ప్రతి ఒక్క ముస్లిం మైనార్టీలు ఎలాంటి అపోహలకు గురి కాకుండా ఆలూరు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి బుసినే విరుపాక్షిని అదేవిధంగా కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి బివై రామయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి బుసినే విరుపాక్షి సోదరుడు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలిపించండి..

విశాలాంధ్ర-మంత్రాలయం : మే 13వ తేదిన జరిగే ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టీటీడీ పాలకమండలి సభ్యులు వై.సీతారామి రెడ్డి ప్రజలను కోరారు. శనివారం మండల కేంద్రంలోని సుజయింద్ర నగర్‌లో సాయంత్రం వైసీపీ నేతలు జి. భీమారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, పెట్రోలు బంక్ శీనన్న ఆధ్వర్యంలో సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య నేతృత్వంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి జగనన్న అందించిన సంక్షేమ పథకాల ను వివరించి ఎంపీ అభ్యర్థిగా బివై రామయ్య, ఎమ్మెల్యేగా వై. బాలనాగిరెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉదయం రామచంద్ర నగర్‌లో వైసీపీ నేతలు జి.భీమారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచ్ హెూటల్ పరమేష్, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ అభ్యర్థిని ఆశీర్వదించండి..

విశాలాంధ్ర-కోసిగి: మంత్రా లయం టీడీపీ అభ్యర్థి రాఘ వేంద్ర రెడ్డిని అత్యధిక మెజా రిటీతో ఎమ్మెల్యేగా గెలిపించు కోవాలని మండల కన్వీనర్ జ్ఞానేష్, పల్లెపాడు సర్పంచ్ రాజేంద్ర నాయుడు, నర్సిరెడ్డి, రామకృష్ణ, మల్లి కార్జున రెడ్డిలు అన్నారు. శనివారం మండల పరిధిలోని సజ్జలగూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ నాయకులు చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా, ప్రతి ఒక్కరి అభివృద్ధి పొందేలా మేనిఫెస్టో రూపొందించాడన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన రెండు ఓట్లను ఒక ఓటు ఎంపీ అభ్యర్థి అయిన పంచలింగాల నాగరాజుకు, మరో ఓటు ఎమ్మెల్యే అభ్యర్థి అయిన రాఘవేంద్ర రెడ్డికి సైకిల్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని గ్రామంలో తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సాతునూరు. కోసిగయ్య, బుజ్జి, విశ్వనాథ్ రెడ్డి, నరసింహులు, బసప్ప, భీమిరెడ్డి, మల్లయ్య, గర్జప్ప, ఖ్లోయ మల్లి, జనార్దన్ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆదర్శ పాఠశాలలకు ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ఆ: జిల్లా వ్యాప్తంగా ఆదర్శ పాఠశాలలో ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం 10 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్ష ఆదర్శ పాఠశాలలో నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి కే సామ్యూల్ శనివారం ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఉదయం తొమ్మిది గంటలకు చేరుకోవాలని వారు సూచించారు. జిల్లాలో 16 సెంటర్లలో ఆదర్శ పాఠశాలలో నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకొని తీసుకొని రావాలన్నారు. విద్యార్థి విద్యార్థులు తప్పకుండా బ్లూ బ్లాక్ పెన్ను ప్యాడు మాత్రమే తీసుకురావాలన్నారు. జిల్లాలో 3923 మంది విద్యార్థులు హాజరవుతున్నారని వారు తెలిపారు.

ప్రశ్నించడం చేతకాని ప్రతిపక్ష పార్టీలను ఓటుతో అంతం చేద్దాం : వామపక్షనేతలు పిలుపు

విశాలాంధ్ర - కర్నూలు : రాష్ట్రంలోని వైసీపీ, టీడీపీలను ఓడించాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. శనివారం నగరంలోని ఎద్దుల ఈశ్వర్ రెడ్డి నగర్‌లో సీపీఐ, సీపీఐ (ఎం) కార్యకర్తలతో సీపీఐ నగర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు అధ్యక్షతన సమా వేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) నుంచి పాణ్యం నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేసిన గౌస్ దేశాయ్ పాల్గొని, ప్రసంగించారు. నరేంద్ర మోడీ ప్రధానిగా కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం అనుసరించే ఆర్థిక విధానాల వల్ల రైతులు కార్మికులు సామాన్యులు మధ్య తరగతి ప్రజలు ధరలు, పన్నులభారాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెట్రోల్ ధరలు డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి ప్రజల మీద మోయలేని బరువు వేసిందని బీజేపీపై విరుచు కుపడ్డారు. దేశంలో ముస్లిం మైనార్టీ, దళితులపై దాడులు హత్యలు అత్యాచారం జరుగుతున్నాయని దుయ్యబట్టారు. రాజ్యాంగాన్ని ద్రవినియోగం చేస్తున్న పార్టీ ఏదైనా ఉందంటే అది బిజెపి అని స్పష్టం చేశారు. మణిపూర్ సంఘటనలను గుర్తు చేశారు.

రాష్ట్రానికి ద్రోహులు టీడీపీ, వైసీపీ : ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ, సీపీఐ(ఎం) కూటమిగా ఏర్పడి మీ ముందుకు వస్తున్నామన్నారు. పాణ్యం నియోజకవర్గ నుంచి సీపీఐ(ఎం) అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని ఆయనను గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సీపీఐ నగర కార్యదర్శి పి రామకృష్ణ రెడ్డి అన్నారు. నేటి వైసీపీ పాలనలో ప్రశ్నించే వారికి గొంతు నొక్కుతున్నారన్నారు. అభివృద్ధి కుంటు పడిందని అన్ని రంగాల కార్మికులు ఉపాధి కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్నాథం మాట్లాడుతూ బిజెపికి ఓటు వేస్తే మనం ద్రోహం చేసుకున్న వాళ్లమవుతామన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క కార్యక్రమం చేశారని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో మతాన్ని అడ్డుపెట్టుకొని అధికారంలోకి రావడానికి చూస్తున్నారని ప్రజలు గుర్తించాలని ఆయన తెలిపారు. హిందూ మతం పేరుతో రాముడికి శివుడికి బిజెపి కండవలు కప్పుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు రాజశేఖర్, మారెళ్ళ విజయ్, నరసింహులు, ఆనంద్ బాబు, సీపీఐ నగర సహాయ కార్యదర్శి మహేష్, నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, అన్వర్, మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి శ్రావణ్ రెడ్డి, ఎద్దుల ఈశ్వర్ రెడ్డి నగర్ శాఖ కార్యదర్శి మల్లేష్ ,పార్థసారథి, కొట్టాల శాఖ కార్యదర్శి కుమార్, రాజా, మారుతి నగర్ శాఖా కార్యదర్శి, బీఆర్ అంబేద్కర్ కాలనీ శాఖా కార్యదర్శి సత్యమ్మ, సురేంద్ర, సోఫియా తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అరాచక పాలనకు చరమ గీతం పాడండి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : వైసీపీ అరాచక పాలనకు ప్రజలు చరమ గీతం పాడాలని, రాష్ట్ర భవిష్యత్తు కోసం టీడీపీ అధినేత చంద్రబాబుకు పట్టం కట్టాలని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ యువనేత రామకృష్ణారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు బసలదొడ్డి ఈరన్న, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు కోడిగుడ్ల ఏసేపు పిలుపునిచ్చారు. శనివారం పెద్దకడబూరు మండలంలోని కంబళదిన్నెలో శనివారం రెండోరోజు మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి తరుపున టీడీపీ నేతలు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ టీడీపీతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇంటింటి ఎన్నికల ప్రచారానికి వెళ్లిన టీడీపీ నేతలకు కంబళదిన్నె గ్రామ ప్రజలు తమ సమస్యలను వివరించారు. తాగడానికి గుక్కెడు మంచినీళ్ల కోసం అష్టకష్టాలు పడుతున్నామని టీడీపీ నేతల ముందు ఏకరువు పెట్టారు. ఎన్నో ఏళ్లుగా తాగునీటి కష్టాలు పడుతున్నా ఎన్నికల సమయంలో మాత్రమే తమ ఇళ్లకు వచ్చి ఓట్లు అడిగి వేయించుకుంటున్నారని, తర్వాత పట్టించుకోరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కంబళదిన్నె గ్రామంలో పారిశుద్ధ్యం పూర్తిగా లోపించి రోగాల బారిన పడుతున్నా పట్టించుకొనే నాథుడే కరువయ్యారని తెలిపారు. సమస్యలు విన్న టీడీపీ నేతలు టీడీపీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలనాగిరెడ్డి ఇక్కడి సమస్యలను గాలికి వదిలేశారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఈరప్ప నాయుడు, భీమ్ రాయుడు, తాయన్న, లక్ష్మన్న, శ్రీనివాసులు, హేబేలు, ముక్కన్న, యంకన్న, కంబగిరి, సంజీవయ్య, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ సారథికే పట్టం కట్టండి : బుట్టా రేణుక

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ప్రజాసంక్షమ సారధి ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డికే పట్టం కట్టాలని ఎమ్మిగనూరు వైసీపీ అభ్యర్థి బుట్టా రేణుక అన్నారు. శని వారం ఎమ్మిగనూరు పట్టణం లో 16వ వార్డు బుట్టా రేణుక, ఆంధ్రప్రదేశ్ స్టేట్ వీరశైవ లింగాయత్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వై.రుద్ర గౌడ్, వార్డు కౌన్సిలర్ వహీద్,పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ అశేష ప్రజాదరణతో ముఖ్యమంత్రి అయిన జగన్ ఇచ్చిన మాట మేరకు అనేక పథకాలు అమలు చేసి ప్రజా సంక్షేమానికి బాటలు వేశారని బుట్టా రేణుక గారు కొనియాడారు. మహాత్మా గాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం జగన్ తెచ్చారని కొనియాడారు. జగన్‌ను ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని, ఈ ఎన్నికల్లో ఆయనను ఆదరిస్తారని అన్నారు. ఇంటింటా ఈ కార్యక్రమం ప్రచారంలో భాగంగా ప్రజలు అపూర్వ ఘన స్వాగతం పలికారు. మే 13న జరగనున్న ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా బుట్టా రేణుక, ఎంపీ అభ్యర్థిగా బీవై రామయ్యని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారం లో వార్డ్ కౌన్సిలర్ వాహీద్, జిక్రియా, సుకూర్, బజార్ రెడ్డి, వాహబ్, అబిద్, సాజిద్, గోవిందు, జావిద్, ఫరూక్, చాందు, రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ బుట్టా శారద, రాష్ట్ర శాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ మాచపురం వెంకటేష్, జిల్లా వక్ బోర్డు ఉపాధ్యక్షులు రియాజ్ అహ్మద్, మున్సిపల్ కోఆప్షన్ మెంబెర్ అబ్రార్,మాధవ స్వామి, డిష్ రఫీ,ఇంద్రసేనారెడ్డి, ఖజా, కౌన్సిలర్లు కేశవరెడ్డ,రాజారత్నం,ఇషాక్,నాయకులు మాజీకౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, కలాం, రజాక్, మంజునాథ్, రఘువీర్, విద్యార్థి నాయకుడు సోమేశ్, కేటీ గౌస్ బుట్టా యూత్ నాయకులు ఫయాజ్, ఉబేద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు 'తమ్ముళ్ల' కొట్లాటలు

విశాలాంధ్ర-కోసిగి: తెలుగు తమ్ముళ్ల మధ్య తగాదా మొదలైంది. స్థానిక నాడిగేని వీధిలో శనివారం తెలుగు తమ్ముళ్లు రెండు వర్గాలుగా చిలిపోయి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ దాడిలో ఎవరికేమి గాయాలు కాలేదు. అక్కడే ఉన్న ద్విచక్ర వాహనాలపై తమ్ముళ్లు కర్రలతో పగలగొట్టారు. ఈ దాడిలో కవరేజ్‌కు వెళ్లిన విలేకరి ద్విచక్ర వాహనం ముందు భాగాన్ని పగలగొట్టారు. నాడిగేని వీధిలో నాడుగేని రంగడు, అయ్యన్న, చిన్న తాయన్న, గతంలో టీడీపీ తరఫున పార్టీలో ఉండి తిక్కా రెడ్డి అనుచరులుగా ఉన్నారు. జాతీయ టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తిక్కారెడ్డిని కాదని, బీసీ సామాజిక వర్గానికి చెందిన మాధవరం రాఘవేంద్ర రెడ్డికి మంత్రాలయం టీడీపీ అభ్యర్థిగా టికెట్ కేటాయించడంతో నియోజకవర్గంలో ఉన్న తెలుగు తమ్ముళ్లు డీలా పడ్డారు. గత్యంతరం లేక కొంతమంది టీడీపీలో రెండు వర్గాలుగా చీలి, ఎవరికి వారు కిమ్మన ఉన్నారు. మరి కొందరు మనకు అభ్యర్థులతో లెక్కలేదు, పార్టీ గుర్తు ముఖ్యమని రాఘవేంద్ర రెడ్డి దగ్గరికి చేరిపోయారు. కొంతమంది తిక్కారెడ్డి అనుచరులు ఎటువెళ్లలేక డైలమాలో పడ్డారు. మరికొందరు అంతర్గతంగా పార్టీ కండువా కప్పుకుని బయట మాత్రం తిక్కారెడ్డి అనుచరులని అంటూ చెప్పుకుంటున్నారు. ఇదిలా ఉండగా నాడిగేని అయ్యన్న ఇంటిలో శనివారం రాఘవేంద్ర రెడ్డి తేనేటి విందుకు హాజరవుతున్నాడని తెలుసుకుని అయ్యన్న కొన్ని గ్రామాల నుంచి టీడీపీ కార్యకర్తలను ఇంటికి పిలిపించి తేనేటి విందు ఇవ్వడం జరిగింది. ఎదురుగా ఉన్న నాడిగేని రంగడు, చిన్న తాయన్న కుటుంబీకులు గతం నుంచి టీడీపీకి ఎంతో సేవ చేశాం, నిన్న, నేడు పార్టీలోకి చేరిన వారికే ప్రాధాన్యత ఇస్తే మా పరిస్థితేంటని కోపంతో దాడుకి దిగారు. ఇరువర్గాలు కర్రలతో దాడులకు ఎగబడ్డారు. వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేసి రెండు వర్గాలను చెదర గొట్టారు. ఆ తర్వాత మంత్రాలయం టీడీపీ అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి సంఘటన స్థలం దగ్గరికి వచ్చి అక్కడి నుంచి ఈ గొడవను చూసి ముందుకు వెళ్ళిపోయారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు.

పీడబ్ల్యుడీ, సీనియర్ సిటిజన్ ఓటర్లు క్యూలో వేచి ఉండకుండా చర్యలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : పోలింగ్ కేంద్రాల్లో పీడబ్ల్యుడి, సీనియర్ సిటిజన్ ఓటర్లు క్యూలో వేచి ఉండకుండా ఓటు వేసేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన రిటర్నింగ్ అధికారులను ఆదేశిం చారు. శనివారం ఉదయం పోలింగ్ కేంద్రాల్లో కల్పించాల్సిన మౌలిక వసతులు, ఫార్మ్ డిస్పోజల్ తదితర అంశాలపై సంబంధిత అధికారు లతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ పిడబ్ల్యుడి, సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్‌జెండర్ ఓటర్లకు పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.. అదే విధంగా వీల్ చైర్లు, బ్రెయిలీ ఓటర్ స్లిప్పులు, బ్రెయిలీ పోస్టర్లను, హెల్ప్ డెస్క్‌లను పోలింగ్ స్టేషన్‌లలో ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ సమయంలో పిడబ్ల్యుడి మరియు సీనియర్ సిటిజన్ ఓటర్లకు ప్రాధాన్యత ఇస్తూ వారిని క్యూలో వేచి ఉండకుండా ఓటు వేసేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. పోలింగ్ కేంద్రాలకు చేరుకోవటంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓటర్లను పోలింగ్ స్టేషన్‌కు తీసుకొని రావడాని కి, తిరిగి పంపడానికి ఎన్సిసి/ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సహాయంగా ఉండేలా చూడాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫార్మ్ 6, 8కి సంబంధించి 7 రోజులు దాటిన దరఖాస్తులు 300 మాత్రమే ఉన్నాయని, 7 రోజులు లోపల ఉన్న దరఖాస్తులు 7 వేల వరకు ఉన్నాయని ఈ నెల 22 వ తేది లోపల డిస్పోస్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా పోలింగ్ కేంద్రాల్లో షేడ్, త్రాగు నీరు, ఫర్నిచర్, బ్యారికేడింగ్ ఏర్పాట్లు చేసేందుకు ప్రతి పోలింగ్ కేంద్రానికి బడ్జెట్ ను కేటాయించడం జరిగిందని, అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.రిటర్నింగ్ అధికారులు నోడల్ అధికారులతో సమన్వయం చేసుకొని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించారా లేదా అని పరిశీలించి విషయాన్ని ఏప్రిల్ 30వ తేది నాటికి నిర్ధారించుకోవాలన్నారు. అదే విధంగా పోలింగ్ కేంద్రాల వద్ద త్రాగు నీరు, విద్యుత్, షేడ్, ఫర్నీచర్, సైన్ బోర్డులు, పోస్టర్లు, బారికేడింగ్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, ఇతర నియోజకవర్గాల ఆర్వోలు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 21, ఏప్రిల్ 2024

కాంగ్రెస్ పార్టీకి సీనియర్ నాయకుడు రాజీనామా

విశాలాంధ్ర - ఆదోని రూరల్: కాంగ్రెస్ జాతీయ పార్టీ క్రమశిక్షణ గలదని సిద్ధాంతాలు కట్టుబడి ఉంటూ వాటిని నమ్ముకున్న నాయకులకు అండగా నిలిచేదని, ప్రస్తుత రాజకీయాల్లో క్రమ శిక్షణ తప్పి సిద్ధాంతాలను వదిలి శాసన సభ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసమే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నియమించినట్లు ఉందని వ్యాఖ్యానిస్తూ సిద్ధాంతాలు నచ్చక కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు నియోజకవర్గ ఇంచార్జీ బోయ నీలకంఠప్ప శనివారం మీడియా ద్వారా తెలియజేశారు. పార్టీ సిద్ధాంతాల కట్టుబడి ఉంటూ నాయకులను కార్యకర్తలను గుర్తించకుండా నియంత వైఖరితో అధిష్టానం నడుచు కోవడం బాధగా ఉందన్నారు. కర్నూలు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థులను నియమించడంలో వైసీపీ గెలుపు కోసమే అభ్యర్థులను నియమించడం జరిగిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన 24 గంటల్లోనే ఆదోని శాసనసభ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షు రాలు షర్మిలారెడ్డి ఆదోని పర్యటనలో భాగంగా అభ్యర్థిని ప్రకటించడం సరి అయింది కాదన్నారు. సుదీర్ఘ నలభై ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ రెండుసార్లు పట్టణ కార్యదర్శిగా, ఒకసారి అధ్యక్షుడి గా, మూడుసార్లు కౌన్సిలర్‌గా పార్టీకి ఎనలేని సేవలు చేసిన ప్రస్తుతం నియోజకవర్గ ఇంచార్జిగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థిని ప్రకటించడంలో ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ప్రకటించడం బాధాకరమన్నారు. రాజీనామా ఆమోద పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడికి పంపినట్లు తెలిపారు.

రాజ వర్ధన్ రెడ్డికి టీడీపీ నాయకుల ఘన నివాళి

విశాలాంధ్ర- సి.బెళగల్: కర్నూలు మండల మాజీ అధ్యక్షుడు, టీడీపీ నాయకుడు డి రాజ వర్ధన్ రెడ్డికి ఆ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. శనివారం డి రాజ వర్ధన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ మండల కన్వీనర్ పోలకల్ తిమ్మప్ప ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు రాజ వర్ధన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చిన్న తిమ్మప్ప మాట్లాడుతూ కర్నూలు నియోజకవర్గంతో పాటు కోడుమూరు నియోజకవర్గం లో కూడా ఆయన ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని ఆయన మరణం పార్టీకే కాక ప్రజలకు కూడా తీరనిలోటని రాజ వర్ధన్ రెడ్డి నిస్వార్థ రాజకీయ నాయకులుగా రాణించి మంచి సౌమ్యునిగా పేదలకు సేవలు అందించి మంచి గుర్తింపు తెచ్చుకొన్నారని వారు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సి.బెళగల్ ఎంపీటీసీ ఈ వీరన్న గౌడ్, బురాన్ దొడ్డి సర్పంచ్ రామాంజనేయులు, రామ్మోహన్ రెడ్డి మైనార్టీ నాయకులు గౌస్ మాజీ జెడ్పీటీసి చంద్రశేఖర్, బాలాజీ వెంకటేష్, బీమన్న, హరి, వెంకటప్ప, చెన్నప్ప తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కనీసం తాగునీరైనా ఇవ్వలేని ప్రభుత్వం అవసరమా..

- బీజేపీ అంటే బాబు, జగన్, పవన్
- ప్రత్యేక హెూదా కాంగ్రెస్ తోనే సాధ్యం
- నిరుద్యోగ సమస్యతో యువతే లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిపోతుంది
- కాంగ్రెస్ అధికారంలోకొస్తే రైతులకు రుణమాఫీ చేస్తాం
- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- కోడుమూరులో న్యాయ బస్సు యాత్ర

విశాలాంధ్ర - కోడుమూరు : దేశంలో బిజెపి అంటే భారతీయ జనతా పార్టీనేమో కానీ రాష్ట్రంలో బీజేపీ అంటే బాబు, జగన్, పవన్ అని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. జగన్, బాబులకు ఇద్దరికీ మోడీతో దోస్తీ కావాలంట,మన రాష్ట్రంలో ఓ ఒక ట్రయాంగిల్ లవ్ స్టోరీ లాగా నడుస్తోం దన్నారు. మోడీకి చంద్రబాబు పొత్తు, జగన్మోహన్ రెడ్డి తొత్తు అని వ్యంగంగా వ్యాఖ్యానించారు. మోడీని ప్రత్యేక హెూదా అడిగే దమ్ము మాత్రం ఇద్దరికీ లేదన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కోడుమూరు పట్టణంలోని స్థానిక కోట్ల సర్కిల్ వద్ద న్యాయ బస్సు లో భాగంగా బహిరంగ సభ జరిగింది. కోడు మూరు చేరుకున్న వైఎస్ షర్మిలకు కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రాం పులయ్య యాదవ్, కోడుమూరు అసెంబ్లీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ ల తో పాటు పొత్తులో భాగంగా ఇండియా కూట మికి మద్దతుగా నిలిచిన వామపక్ష పార్టీలైన సీపీఐ నాయకులు రాజు, సీపీఐ(ఎం) నాయకులు గఫర్ మియా, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై ఘన స్వాగతం పలికారు.న్యాయ బస్సు యాత్ర సందర్భంగా కోట్ల సర్కిల్ లోని ప్రాంతమంతా చిన్నారులు, మహిళలు, ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి జనసంద్రంగా మారింది. సమావేశానికి హాజరైన అశేష జనావాహిని మధ్య వైయస్ షర్మిల చేసిన ప్రసంగం ప్రజలం దరిని ఆకట్టుకుంది. వైఎస్ షర్మిల మాట్లాడుతూ బీజేపీ ప్రత్యేక హెూదా ఇవ్వదని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కూడా సహకరించదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రత్యేక హెూదా తోపాటు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం సాధ్య మవుతుందన్నారు. చంద్రబాబుకు ఓటేసిన జగన్‌కు ఓటేసిన అది బిజెపికి ఓటు వేసినట్లే నన్నారు. రాష్ట్రంలో బీజేపీ, వైసీపీ, టీడీపీ మూడు పార్టీలకు ఓటు వేస్తే మీ ఓట్లు డ్రైనేజీలో వేసినట్లేనని ఉదహరించారు.జగన్ అధికారంలోకి రాకముందు మద్యపానం నిషేధమని చెప్పి,అధికారంలోకి వచ్చాక తాము ఏది అమ్మితే అదే కొనాలని,నాసిరకం మద్యం అమ్మకాలతో లక్షల కోట్లు వెనకేసుకుంటున్నారని ఘాటుగా విమర్శించారు. జగన్ అమ్మిన మద్యం తాగి మన రాష్ట్రంలో 25 శాతం మంది లివర్ వ్యాధుల బారిన పడి చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి వారేనా దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను నెరవేర్చేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధి లేక యువత పక్క రాష్ట్రాలకు వలసలు వెళ్తున్నారని, రాబోయే రోజుల్లో రాష్ట్రం యువత లేని రాష్ట్రంగా మారుతుందని తెలిపారు.నియోజకవర్గానికి కనీసం తాగునీరైనా ఇవ్వలేని జగనన్న ప్రభుత్వం అవసరమా అని ప్రజలను కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతుల సంక్షేమానికి వైయస్సార్ ఎన్నో పథకాలు అమలు చేశాడని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొస్తే రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. డబ్బులు ఎవరు ఇచ్చిన తీసుకోండని,కానీ మే 13న జరిగే ఎన్నికలలో కర్నూల్ ఎంపీ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్,కోడుమూరు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పరిగెల మురళీకృష్ణలకు మద్ద తిచ్చి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకే మీ ఓటు వేయాలని ప్రజలను షర్మిల అభ్యర్థించారు. అంతకుముందు మొట్టమొదటిగా బహిరంగ సభను ఉద్దేశించి సిపిఐ నాయకులు రాజు వైయస్ షర్మిలమ్మ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బలపరిచి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు.అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు రాం పులయ్య యాదవ్, మురళి కృష్ణలు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జిల్లా నాయకులు బాబురావు, కోడుమూరు సీపీఐ నాయకులు సులోచనమ్మ, మద్దూరు రాముడు,ఆటో మధు, ఏఐఎస్ఎఫ్ రంగస్వామి, సీపీఐ(ఎం) నాయకులు వీరన్న, బజ్జీల ఈరన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్నూలు అభివృద్ధికి కృషి చేస్తా : టీజీ భరత్

విశాలాంధ్ర - కర్నూలు : నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని ఎన్డీఏ కూటమి అభ్యర్థి టిజి భరత్ అన్నారు. శనివారం భారతీయ జనతా పార్టీ కర్నూలు అసెంబ్లీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం మౌర్య ఇన్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ రాజ్యసభ సభ్యులు, బీజేపీ నేత టీజీ వెంకటేష్, కర్నూల్ ఎన్డీఏ కూటమి ఎమెల్యే అభ్యర్థి టీజీ భరత్, టిడిపి ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి అయిన టీజీ భరత్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని బీజేపీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. వెనుకబడిపోయిన కర్నూలు నగరాన్ని టీజీ భరత్‌ను గెలిపించి అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. టీజీ భరత్ మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజాసేవ చేసేందుకు వస్తున్న తనని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఇంఛార్జీ అంకాల్ రెడ్డి, కర్నూల్ అసెంబ్లీ కన్వీనర్ సూర్య ప్రకాష్, జనసేన కర్నూల్ ఇంఛార్జి అర్షద్, బీజేపీ రాష్ట్ర మైనార్టీ సెల్ సెక్రటరీ హుస్సేన్, బీజేపీ సీనియర్ నాయకులు రామస్వామి, కపిలేశ్వరయ్య, రంగస్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీగా గెలిచి రాజవర్ధన్‌రెడ్డికి అంకితం చేస్తా

విశాలాంధ్ర - కర్నూలు : ఎంపీగా గెలిచి ఆ పదవిని సర్గీయ రాజవర్ధన్‌రెడ్డికి అంకితం చేస్తానని, ఆయన ఆశయాల సాధనకు తనవంతుగా కృషి చేస్తానని కర్నూలు టీడీపీ పార్లమెంటు అభ్యర్థి బస్తిపాడు నాగరాజు అన్నారు. శనివారం దివంగత టీడీపీ నాయకుడు, మాజీ ఎంపీపీ రాజావర్ధన్ రెడ్డి 2వ వర్ధంతి సంధర్భంగా ఆయన చిత్రపట్టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి నాగరాజు మాట్లాడుతూ రాజవర్ధన్ రెడ్డి రోడ్డు ప్రమాదానికి గురై చిన్న వయసులోనే మరణించడం బాధాకరమన్నారు. తన రాజకీయ ఎదుగుదలకు ప్రోత్సహించింది రాజవర్ధన్ రెడ్డేనని, తనకు ఎంపీ టిక్కెట్ రావడానికి మొదటగా బీజం వేసింది కూడా ఆయనేనన్నారు. ఈ ఎన్నికల్లో ఎంపీగా గెలిచి ఆపదవిని ఆయనకు అంకితం చేస్తానన్నారు. కర్నూలు, కోడుమూరు నియోజకవర్గాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రాజవర్ధన్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకెళ్తున్న ఇండియా కూటమి అభ్యర్థి

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : నంద్యాల నియోజకవర్గ అసెంబ్లీ ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న గోపవరం గోకుల కృష్ణారెడ్డి శనివారం నంద్యాల మండల పరిధిలోని గుంతనాల, బ్రాహ్మణపల్లి గ్రామాలతోపాటు రైతుల పొలాల దగ్గరికి వెళ్లి రైతులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత 2019 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు బిజెపి కూటమికి ఓట్లు వేస్తే ఇబ్బందులు పడతారని చెప్పడం జరిగిందన్నారు. అభివృద్ధి జరగాలంటే ఇండియా కూటమి తరఫున పోటీలో ఉన్న నన్ను హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

వైసీపీని వీడి టీడీపీలోకి చేరిక

విశాలాంధ్ర - మంత్రాలయం : నియోజకవ్గంలోని రచ్చుమర్రి గ్రామం కుచెందిన న్యాయవాది విజయ్ కుమార్ ఆధ్వర్యలో 200 కుటుంబాలు మంత్రాలయం టీడీపీ ఉమాడి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన రాఘవేంద్ర రెడ్డి సమక్షంలో చేరిక.చంద్రబాబు సారాధ్యం లోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మంత్రాలయం నియోజక అభివృద్ధి రాఘవేంద్రన్నకే సాధ్యం అంటూ వైసీపీ కార్యకర్తలు బాలరాజు దేవరాజు, నర్సప్ప, అంటోనీ, ముక్కిరప్ప, బొజ్జప్ప, శేఖర్, రాజు, మురిని ముక్కిరయ్య, నర్సన్న, ఆశీర్వాదం, తిక్కయ్య, యేసురాజు, బంగారాజు, చంద్రప్ప, ప్రసాద్ నాగరాజు,గోపి దేవధానం, ఇతర కుటుంబాలు టీడీపీ లోకి చేరారు. జనసేన ఏసోబు, మధు పాల్గొన్నారు. ఎస్సీ కాలనీలోని చిదానంద ఆధ్వర్యంలో మాల 30 కుటుంబాల వైసీపీ కార్యకర్తలు రామలింగ, తలారి హనుమంతు, చిన్న రామలింగప్ప, రాయుడు, శివరాముడు, కరెన్న,హనుమంతు, నారాయణ,వీరేష్,సిద్ధూ, మల్లికార్జున, మునిస్వామి, హనుమంతు, మళ్ళీ, టీడీపీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో ఉసెని, వీరేష్, తిమ్మప్ప, రామయ్య, యాగంటి నాగరాజు, హనుమంతు, బంగారయ్య ముక్కారప్ప, చిన్న పక్కిరయ్య మరియు తదితరులుపాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసీపీకి ఓటు వేయాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : పేదలందరికీ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసీపీకి ఓటు వేయాలని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి స్పష్టం చేశారు. శనివారం పెద్దకడబూరు మండలం దొడ్డిమేకలలో గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, వైసీపీ నేత గజేంద్రరెడ్డి ఆధ్వర్యంలో, కల్లుకుంటలో గ్రామ సర్పంచ్ ఇస్మాయిల్, వైసీపీ నేత సత్యగౌడ్ ఆధ్వర్యంలో మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తరుపున ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసీపీ నేతల ఎన్నికల ప్రచారానికి ఆయా గ్రామాల ప్రజలు నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా వైసీపీ నేతలు ప్రదీప్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రవిచంద్రారెడ్డి, గజేంద్రరెడ్డి, గ్రామ సర్పంచులు చంద్రశేఖర్, ఇస్మాయిల్, వైస్ ఎంపీపీ ఇర్ఫాన్ దేశాయ్, ఎంపీటీసీ మల్లేష్ ప్రతి ఇంటికి వెళ్లి గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ, మీ కుటుంబాలకు జగన్ నుండి మేలు జరిగి ఉంటే వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలనాగిరెడ్డికి, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్యలకు ఓటు వేసి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందాలంటే మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలని సూచించారు. టీడీపీ నేతలు చెప్పే మాయ మాటలు నమ్మి మరోమారు మోసపోవద్దని, చంద్రబాబు ఇచ్చిన మాట మీద నిలబడే మనిషి కాదని వివరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రఘురామ్, పూజారి ఈరన్న, విజేయేంద్రరెడ్డి, శివరామిరెడ్డి, నవీన్ రెడ్డి, కేపీ యల్లప్ప, ముక్కరన్న, అర్లప్ప, భాస్కర్, రామలింగప్ప, మహబలేశ్వర్, ఉచ్చప్ప, నరశింగప్ప, చిన్న తిక్కన్న, షేర్ ఖాన్, లక్ష్మన్న, విజయ్ కుమార్, లోకయ్య, సుధాకర్, ప్రసాద్, కొరవ సుందరం, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదోని నాది.. అభివృద్ధి చేసి చూపిస్తా

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ఆదోని నియోజకవర్గం దందాలు, దౌర్జన్యాలు, కబ్జాలతో ప్రజలు విసిగి చెంది పోతున్నారని ఇకమీదట ఆదోని నియోజకవర్గం నాది అభివృద్ధి చేసి చూపిస్తానని అసెంబ్లీ కూటమి బిజెపి బలపరిచిన అభ్యర్థి డాక్టర్ పార్థసారథి ప్రజలకు భరోసా ఇచ్చారు. శనివారం మండలంలోని బైచిగేరి,సాంబగల్లు, కపటి, నాగలాపురం గ్రామాలలో ఎలక్షన్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు నెత్రుత్వంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు గతంలో టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ కూటమి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు భరోసా ఇచ్చారు. కూటమి అభ్యర్థి డాక్టర్ పార్థ సారధి మాట్లాడుతూ 2019ఎన్నోకల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసినప్పుడు ప్రతి గడపకు తాగునీటి కొళాయి కనెక్షన్ ఇస్తానని,ప్రస్తుత ఎమ్మెల్యే సాయిప్రాద్ రెడ్డి నమ్మించి ఒప్పిచ్చి గద్దికెక్కిన తర్వాత ఇచ్చిన హామీలను విస్మరించడం ఘనత వారికే దక్కింది అన్నారు. సుదీర్ఘ 15సంవత్సరాలు ఎమ్మెల్యే గా ఉన్న సాయిప్రసాద్ రెడ్డిని గద్దె దింపేందుకు 23రోజులు మాత్రమే గడువు ఉందన్నారు. భూ కబ్జాల ఎమ్మెల్యే చివరకు దేవుడి కి చెందిన పొలాలను కూడా వదలడం లేదంటే ఎంత నీచమైన మనస్తత్వము ప్రజలు గమనించాలన్నారు. కపటి గ్రామంలో పంచాయతీకి చెందిన భూమిని ఆక్రమించుకొని అక్రమది రిజిస్ట్రేషన్ లతో కోట్ల రూపాయలు దండుకున్నారన్నారు. అభివృద్ధి చేస్తాడని నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తే రౌడీయిజం గుండాయిజం చేస్తున్నాడని అగ్రహ వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి పై తన దగ్గర ఉన్న వైసిపి కార్యకర్తలు నాయకులు తనకు ఫోన్ చేసి మీకే ఓటు వేస్తామని ధైర్యంగా ఉండమనితెలియజేశారు. 23 రోజుల్లో ఎమ్మెల్యేగా గెలుపొంది రౌడీయిజానికి దౌర్జన్యాలకు భూకబ్జాలకు స్వస్తి పలకదామని డాక్టర్ పార్థసారథి ప్రజలకు ధైర్యాన్ని తెలియజేశారు. టీడీపీ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏసి శ్రీకాంత్ రెడ్డి,ఉమ్మి సలీం,మాన్వి దేవేంద్రప్ప, మాజీ సర్పంచ్ మాధవ, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ మహాదేవ, బీజేపీ యువ నాయకులు ఉషారాజు తదితరులు పాల్గొన్నారు.

23న వీర హనుమాన్ విజయ శోభాయాత్ర

విశాలాంధ్ర - కర్నూలు : ఈనెల 23న నగరంలో జరుగు వీర హనుమాన్ విజయ శోభయాత్రను విజయం వంతం చేయాలని విశ్వహిందూపరిషత్ జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ కోరారు. శనివారం వరసిద్ధి వినాయకాయ ఆలయం సమావేశ మందిరం లో పత్రికా విలేఖరుల సమావేశం నిర్వంహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈనెల 23 వ తేదీ చైత్రశుద్ధ పౌర్ణమి రోజున వీర హనుమంతుని జన్మదినం " హనుమజ్జయంతి " సందర్భంగా ఆనవాయితీ గా ప్రతి సంవత్సరం శ్రీశ్రీ వీర హనుమాన్ విజయ శోభాయాత్ర యాత్రలి పేరుతో నిర్వహిస్తున్నామన్నారు.సాయంత్రం 4:30 గంటలకు కర్నూలు పాత నగరంలోని జమ్మి చెట్టు వద్ద గల శ్రీ లలితా పీఠం నుండి ప్రారంభమై చిత్తారి వీధి,కుమ్మరి వీధి కూడలి, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కూడలి, పూల బజార్ కూడలి మీదుగా గడియారం ఆసుపత్రి పెద్ద మార్కెట్ డా. బి.ఆర్ అంబేద్కర్ కూడలి మీదుగా కొండారెడ్డి బురుజు వద్దకు చెరుకుని అక్కడ ఒక మారు "సామూహిక హనుమాన్ చాలీసా" పారాయణం అనంతరం యాత్ర కోట్ల విజయభాస్కర్ రెడ్డి కూడలి, గోశాల మీదుగా స్వామి వివేకానంద కూడలి చేరుకుని అక్కడి నుండి బుధవారపేటలోని ఓం సాయి శ్రీ సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు చేరుకుని అక్కడి ఉన్న హనుమాన్ మూర్తికి పూజలు చేసిన అనంతరం మహా మంగళ హారతి తో కార్యక్రమం సమాప్తము వుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమానికి కర్నూలు నగరంలో యువకులు, కుల సంఘాల నాయకులు, ధార్మిక సంస్థల ప్రతి నిధులు, సేవా సంస్థల ప్రతినిధులు, కళా శాలల విద్యార్థులు , పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర కోశాధికారి సందడి మహేశ్వర్, బజరంగ్దళ్ విభాగ్ కన్వీనర్ నీలి నరసింహ, విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా కార్యదర్శి మాళిగి భాను ప్రకాష్ ,సహకార దర్శులు గూడూరు గిరిబాబు, గోవింద రాజులు, కోశాధికారి అయోధ్య శ్రీనివాస రెడ్డి, నగర బజరంగ్ దళ్ కన్వీనర్ తెలుగు భగీరథ,కారణం సుధాకర్, బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి కోనవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - సి.బెళగల్ : నేటి నుండి అనగా ఆదివారం రోజు నుండి సి.బెళగల్ మండలం కృష్ణ దొడ్డి గ్రామంలో కొండపై వెలసిన కోన వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. 21 వ తేదీ ఆదివారం గరుడోత్సవ కార్యక్రమం 22వ తేదీ సోమవారం శ్రీవారి కల్యాణ మహోత్సవం, బ్రహ్మోత్సవం 23వ తేదీ మంగళవారం స్వామివారి రథోత్సవం నిర్వహించడం జరుగుతుందని, 24వ తేదీ బుధవారం పారువేట 25న గురువారం వసంతోత్సవంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు పూర్తి అవుతాయని వారు తెలిపారు. స్వామి వారి జాతర సందర్భంగా పాల పండ్ల బండ బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. పాల పండ్ల బండలాగుడు పోటీలలో పాల్గొనదలచిన వారు ఎంట్రీ ఫీజు రూ.500 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని, బండలాగుడు పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.40 వేలు, రెండో బహుమతి రూ.30వేలు, మూడో బహు మతి రూ.20 వేలు కోన వెంకటేశ్వర స్వామి దేవాలయం వారు ఇవ్వనున్నట్లు తెలిపారు. నాలుగో బహుమతి రూ.10 వేలు కుమ్మరి ఎల్లప్ప కుమారుడు కుమ్మరి మద్దిలేటి బ్రాహ్మణ దొడ్డి గ్రామం, ఐదో బహుమతి రూ.6 వేలు కురువ గోకారి కుమారుడు కురువ శ్రీనివాసులు సి.బెళగల్ ఇవ్వడం జరుగుతుందని ధర్మకర్తలు తెలిపారు. స్వామివారి జాతరకు వచ్చే భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏ ప్రతాపరెడ్డి ఆయన సతీమణి సరస్వతమ్మ ఈర్లదిన్నె గ్రామం, అక్కమ్మ గారి శ్రీనివాసులు కాంట్రాక్టర్ సి.బెళగల్, భక్తుల నిర్వహించడం జరుగుతుందని, భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని, శ్రీవారి కృపకు పాత్రులు కాగలరని కృష్ణదొడ్డి గ్రామ ప్రజలు, ధర్మకర్తలు ఇ.రాములయ్య ఇ.సుబ్బయ్య తెలిపారు.

గ్రామాల్లో టీడీపీ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-తుగ్గలి: మండల పరిధిలో రాంకొండ, ముక్కెళ్ళ గ్రామాలలో పత్తికొండ నియోజకవర్గం టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు బలపరచిన ఎమ్మెల్యే అభ్యర్థి కేయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు రాంకొండ గ్రామం ఆర్ ఎస్ పెండేకల్ గ్రామం లోని స్థానిక తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు డాక్టర్ చంద్రన్న. రాంకొండ పంచాయతీ మాజీ సర్పంచ్ మసాలా శ్రీనివాసులు మరియు ముక్కెళ్ళ గ్రామ సర్పంచ్ సుజాత సర్పంచ్ గౌరవ సలహాదారులు రామచంద్ర ఆధ్వర్యంలో తుగ్గలి మండల తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు రాతన ఈరమ్మ సమక్షంలో రెండు గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో ఉన్న ప్రతి ఇంటింటికి వెళ్లి టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు కార్యకర్తలు ప్రసాద్ బాబు,టీడీపీ కార్యకర్త నిలమ్మ, తిమ్మప్ప, వెంకటేష్,ఐ టీడీపీ కార్యకర్త రాంకొండ ఎమ్ మోహన్ బాబు, చిట్యాల తిమ్మప్ప, తోలు నడిపి చెన్నయ్య, తోలు చెన్న కృష్ణ,మరియు ముక్కెళ్ళ టీడీపీ నాయకులు అరవ బాల బొజ్జన్న, గిరి, మునిరత్నం, మరియు టీడీపీ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - బనగానపల్లె: పట్టణం పాత రైస్ మిల్ ఏరియాలో నిర్వహించిన చంద్ర బాబు నాయుడు పుట్టినరోజు వేడుకల్లో బనగానపల్లె టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విజినరీ లీడర్, నవ్యాంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పరుగులు పెట్టించిన నాయకుడని, అవినీతి, అరాచకపాలనకు అంతం పాలకడానికి, ఆరు కోట్ల ఆంధ్రుల భవితవ్యయానికి, రాష్ట్ర పునర్మాణానికి చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి అవ్వాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె పట్టణ టీడీపీ, జనసేన నాయకులు, వాణిజ్య విభాగ చైర్మన్ టంగుటూరి సీనయ్య, తెలుగు యువత అధ్యక్షుడు బొబ్బల గోపాల్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు ఖాసింబాబు, ఉప సర్పంచ్ బురానుద్దీన్, మిట్టపల్లి సర్పంచ్ తులసి రెడ్డి, కొనిదల పుల్లారెడ్డి, రామ మద్దిలేటి రెడ్డి, ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు రాయలసీమ సలాం, వార్డు నెంబర్ అల్తాఫ్, అత్తర్ కలం, ఇస్మాయిల్ ఖాన్ పాల్గొన్నారు.

జనసేన పార్టీలో చేరిన వైసీపీ కార్యకర్తలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని తాలూకా జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం రుద్రవరం మండలం పెద్ద కంబలూరు గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు ఎర్రం హరి నారాయణ రెడ్డి, గుల్లదుర్తి నరసింహ గౌడ్, పగడాల మల్లికార్జున, పగిడి ప్రభాకర్ , గడ్డం మనీ, షేక్ అబ్దుల్ , చిటికెల కుమార్, చింతల నాగరాజు, పగిడి చిన్న ఓబులేష్ తో పాటు 25 కుటుంబాల వారు స్వచ్ఛందంగా జనసేన పార్టీలో చేరారు. వీరికి తాలూకా జనసేన పార్టీ ఇంచార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తాలుకా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, రాంపల్లి రామకృష్ణ, దాదిరామిరెడ్డి, మస్తాన్, చింతకుంట నారాయణరెడ్డి, దాలు రత్నమయ్య తదితరులు పాల్గొన్నారు

కొలిచేవారికి కొంగుబంగారం శ్రీ కోన వెంకటేశ్వర స్వామి

విశాలాంధ్ర - సి.బెళగల్ : కొలిచిన వారికి కోరికలు తీర్చే స్వామిగా మహిమాన్వితులుగా సి.బెళగల్ మండల పరిధిలోని కృష్ణ దొడ్డి గ్రామ సమీపంలో ఉన్న కొండపై వెలసిన శ్రీ కోన వెంకటేశ్వర స్వామిని కొలిచిన భక్తులకు కోరికలు తీర్చే స్వామిగా కొలిచిన వారికి కొంగుబంగారంగా విరాజిల్లుతున్నారు.

స్వామి వారి చరిత్ర : పూర్వం గొర్రెల కాపరులు కోడుమూరు హంద్రీ నది తీర ప్రాంతంలో గొర్రెలను మేపుకొనుచుండగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విగ్రహం వారికి దొరికినట్లు పురాణాలు చెబుతున్నాయి. గొర్రెల కాపరులు అక్కడి నుండి స్వామివారి విగ్రహాన్ని తీసుకొని గొర్రెలను మేపుకుంటూ రావడం జరిగిందని అయితే కృష్ణ దొడ్డి కొండపైకి రాగానే గొర్రెల కాపరులు మోసుకుని వచ్చిన స్వామివారి విగ్రహం బరువు కావడంతో ఆ గొర్రెల కాపరులు అక్కడే స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగిందని ఇక అప్పటి నుండి ఇప్పటివరకు స్వామి వారు మహిమలను అందుకుంటూ మండలంలోని ప్రజలే కాక ఇతర రాష్ట్రాల నుండి మరియు ఇతర జిల్లాల నుండి కూడా వచ్చి భక్తులు స్వామి వారికి మొక్కుబడులు తీర్చుకుంటున్నారు. తిరుమల తిరుపతికి వెళ్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోలేని పేదవారు సైతం శ్రీ కోన వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటే తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నంత పుణ్యం వస్తుందని, వచ్చిన భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించు కొంటారు. ప్రతి ఏటా చైత్రమాసంలో పౌర్ణమి రోజున స్వామివారి రథోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆ స్వామివారి రథోత్సవం రోజున మండల పరిధిలోని చుట్టుపక్కల గ్రామాలైన బురాన్ దొడ్డి, గొల్లలదొడ్డి, మారందొడ్డి, బ్రాహ్మణదొడ్డి, బ్యాతోలి, మండల కేంద్రమైన సి బెలగల్ తో పాటు చుట్టుపక్కల గ్రామాలు కూడా భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకొని స్వామివారి రథోత్సవాన్ని తిలకించి స్వామివారి కృపకు పాత్రులవుతారు.